# నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక
NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 7.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 43 ‖ వెల (Price) రూ.6.50 | తదియ

బుధవారం, సూర్యోదయం: 5-57, సూర్యాస్తమయం: 6-46. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం శుక్ల పక్షం తిథి: తదియ రాత్రి 10-06 వరకు. నక్షత్రం: పూర్వఫల్గుణి రాత్రి 8-30 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-38 నుంచి మర్నాడు ఉదయం 6-26 వరకు. రాహుకాలం: పగలు 12-21 నుంచి పగలు 1-57 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-56 నుంచి పగలు 12-47 వరకు. అమృతకాలం: పగలు 1-21 నుంచి పగలు 3-09 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline


## ఫోగాట్ పతక గర్జన



ఒలింపిక్స్ ఫైనల్‌కు తొలి భారత మహిళా రెజ్లర్

అరుదైన రికార్డు సొంతం చేసుకున్న వినేశ్ › 14

## ఫైనల్‌కు నీరజ్ చోప్రా




జావెలిన్‌త్రోలో తుది పోరుకు

తొలి ప్రయత్నంలోనే 89.34 మీటర్ల దూరం › 14

# 5,560 కోట్లతో పైప్‌లైన్!

- హైదరాబాద్‌కు నీళ్ల కోసమంటూ పరిపాలన అనుమతి
- మల్లన్నసాగర్ నుంచి నగరానికి 15 టీఎంసీల తరలింపు
- 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 60 శాతం ఏజెన్సీ ఖర్చు
- రెండేండ్లలో భారీ పైపులైన్, నీటిశుద్ధి కేంద్రాల నిర్మాణం
- కేసీఆర్ ప్రభుత్వంలో గోదావరి మొదటి దశ పూర్తి
- కాళేశ్వరం 30 టీఎంసీలతో నగరానికి శాశ్వత భరోసా

హైదరాబాద్ సిటీబ్యూరో, ఆగస్టు 6 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్ మహా నగర భవిష్యత్తు తాగునీటి అవసరాలు తీర్చేందుకు 'గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లయ్ ఫేజ్-2'కు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ మంగళవారం జీవో 345 జారీచేశారు. గోదావరి రెండో దశ పనులకు ప్రభుత్వం రూ.5,560 కోట్లు కేటాయించింది. హెచ్ఏఎం మోడ్‌లో భాగంగా 40 శాతం ప్రభుత్వ వాటా, 60 శాతం సంబంధిత ఏజెన్సీ ఖర్చు చేయాల్సి ఉంటుంది. ప్రాజెక్టు దక్కించుకున్న ఏజెన్సీ రూ.3,336 కోట్లు తొలుత భరించి ఆ తర్వాత జలమండలి నుంచి వసూలు చేయనుంది. 40 శాతం ప్రభుత్వ వాటా కోసం రూ. 2,224 కోట్ల హడ్కో › 2వ పేజీలో

# పైప్‌లైన్‌లో పారేదేంది?

## గోదావరి మంచినీటి పథకం వెనుక మతలబేమిటో?

మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్‌కు ఇప్పటికే పంప్‌హౌజ్, కాల్వలు సిద్ధంగా ఉన్నాయి. వ్యవసాయ అవసరాల కోసం కొండపోచమ్మను ఎట్లాగూ నింపాల్సిందే. దగ్గర్లో ఉన్న కొండపోచమ్మ నుంచి గ్రావిటీలో సిటీకి నీళ్లు తెచ్చుకునే వీలున్నా దాన్ని కాదని దూరంగా ఉన్న మల్లన్న సాగర్‌కు పైప్‌లైన్ వేయడం ఎందుకన్నది నిపుణుల ప్రశ్న

నాడొకమాట.. నేడొక మాట తుమ్మిడి హట్టిలో నీటి లభ్యత లేదని, ప్రాణహితలో ఉన్నదని కేసీఆర్ కాళేశ్వరాన్ని ఎంచుకుని ప్రాజెక్టు కడితే కాంగ్రెస్ దాన్ని తప్పన్నది. మరిప్పుడేమో కొండ పోచమ్మలో నీళ్లు తక్కువని, మల్లన్నసాగర్‌లో మాత్రమే ఉన్నాయని అక్కడ నుంచి పైప్‌లైన్ వేస్తున్నది.




సిద్దిపేట జిల్లాలోని రంగనాయకసాగర్‌లోకి మంగళవారం కాళేశ్వరం నుంచి గోదావరి జలాలను విడుదల చేశారు. చంద్లాపూర్‌లోని సర్జ్‌పూల్ నుంచి రెండు పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నారు.

### గ్రావిటీ వద్దని నిధుల 'పంపింగ్'కే సర్కారు మొగ్గు
### అదనంగా 27 కిలోమీటర్లు పెరిగిన పైప్‌లైన్
### రూ.540 కోట్లకుపైగా అదనపు భారం

- కొండపోచమ్మ నుంచి గ్రావిటీపై కేసీఆర్ సర్కార్ డిజైన్
- తాజాగా మల్లన్నసాగర్‌ను ఎంచుకున్న రేవంత్ సర్కార్
- దగ్గరలోనే ఉన్న కేశవాపురం కాదని దూరానికి పైప్‌లైన్
- మార్పుపై నీటి పారుదల, జలమండలి చెరో వాదన
- 108 మీటర్ల మేర నీటి ఎత్తిపోతకు ఖర్చు తడిసిమోపెడు

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి/సిటీబ్యూరో, ఆగస్టు 6 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన కొండపోచమ్మ సాగర్ ఎఫ్ఆర్ఎల్ 618 మీటర్లు! ఇదే పథకంలో భాగంగా నిర్మించిన మల్లన్నసాగర్ రిజర్వాయర్ ఎఫ్ఆర్ఎల్ 557 మీటరు! మరి 595 మీటర్ల ఎత్తులో ఉన్న మేడ్చల్ జిల్లాలోని ఘన్‌పూర్ ప్రాంతానికి గోదావరి జలాలను తరలించాలంటే ఎవరైనా దేనిని › 2వ పేజీలో






తెలంగాణలో జీవన ఇంధన ప్లాంట్ కోసం అమెరికాలో ఒప్పందం చేసుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్, ప్రవీణ్ పరిపాటి

# ఒప్పందం 'స్వచ్ఛ'మేనా?

## జీవ ఇంధన ప్లాంట్‌పై అగ్రిమెంట్.. అనేక అనుమానాలు

- స్వచ్ఛ్ బయోతో ఒప్పందం అంటూ సీఎంవో ప్రకటన
- దాని చైర్‌పర్సన్ ప్రవీణ్ పరిపాటితో పత్రాల మార్పిడి
- ప్రవీణ్ పరిపాటి పేరు మీద కనిపించని స్వచ్ఛ్ బయో
- అసలు స్వచ్ఛ్ బయో పేరుతో కంపెనీయే కరువు
- రికార్డుల్లో ఉన్నది స్వచ్ఛ్ బయో గ్రీన్ ప్రైవేట్ లిమిటెడ్
- డైరెక్టర్‌గా సీఎం తమ్ముడు జగదీశ్వర్‌రెడ్డి ఎనుముల
- 15 రోజుల కిందే ఏర్పాటు.. షేర్ క్యాపిటల్ 10 లక్షలు

**లేని కంపెనీతో ఒప్పందం జరిగిందా?**

**సీఎం తమ్ముడి కంపెనీ పేరు తప్పు రాశారా?**

**సీఎంవో వివరణ ఇవ్వాలన్న నెటిజన్లు**

హైదరాబాద్, ఆగస్టు 6 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో రూ.వెయ్యి కోట్లతో బయో ఫ్యూయెల్స్ ప్లాంటును ఏర్పాటు చేసేందుకు 'స్వచ్ఛ్ బయో' అనే కంపెనీ ముందుకొచ్చింది. సోమవారం న్యూయార్క్‌లో జరిగిన చర్చల అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో కంపెనీ చైర్మన్ ప్రవీణ్ పరిపాటి ఎంవోయూ కుదుర్చుకున్నారు. మొదటిదశలో దాదాపు రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో ప్లాంట్ నిర్మించనున్నారు. ఈ ప్లాంట్ ఏర్పాటులో 250 మందికి ప్రత్యక్షంగా, 250 మందికి పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. స్వచ్ఛ బయోతో అంతర్జాతీయ భాగస్వామిగా ఉన్న సుగనిత్ బయో రెన్యువబుల్స్ కంపెనీ.. › 11వ పేజీలో

# రైతుభరోసా ఇప్పట్లో ఇవ్వలేం


- పెట్టుబడి సాయం పంపిణీ ఆలస్యం అవుతుంది
- రైతులు, మేధావుల అభిప్రాయ సేకరణ పూర్తికాలేదు
- విధివిధానాలపై అసెంబ్లీలో చర్చించలేకపోయాం
- రైతు, కౌలురైతు అంశంపై ఇంకా స్పష్టత రావాలి
- పంట వేసిన రైతులకే రైతుభరోసా: మంత్రి తుమ్మల

హైదరాబాద్, ఆగస్టు 6(నమస్తే తెలంగాణ): వానకాలం సీజన్ రైతు భరోసా (రైతుబంధు) పెట్టుబడి సాయం పంపిణీపై ప్రభుత్వం చేతులెత్తిసినట్టే కనిపిస్తున్నది. పెట్టుబడి సాయం ఇప్పట్లో ఇవ్వలేమని, ఆలస్యమవుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. రైతుభరోసా విధి విధానాలపై రైతులు, మేధావులతో అభిప్రాయ సేకరణ పూర్తి కాలేదని తెలిపారు. మంగళవారం ఆయన సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. రైతుభరోసాపై చర్చలు జరుపుతున్నామని, పంట వేసిన రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం భావిస్తున్నదని వెల్లడించారు. ఇందుకోసం రైతులు, రైతు సంఘాల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికి ఐదారు ఉమ్మడి జిల్లాల్లో మాత్రమే అభిప్రాయ సేకరణ పూర్తయిందని, మరో మూడు నాలుగు జిల్లాలు మిగిలి ఉన్నాయని పేర్కొన్నారు. శాసన సభ సమావేశాల కారణంగా అభిప్రాయ సేకరణ వాయిదా పడినట్టు తెలిపారు. అభిప్రాయ సేకరణ పూర్తయిన తర్వాత నిజమైన, పంట వేసిన రైతులకు మాత్రమే ఇవ్వాలనేదే ప్రభుత్వ ఆలోచన అని స్పష్టంచేశారు. దీంతోపాటు రైతులు, కౌలు రైతుల అంశంపై కూడా › 3వ పేజీలో



## 15 లోగా 2 లక్షల మాఫీకి ప్రయత్నిస్తం

- తప్పులతో మాఫీ కాకపోతే బ్యాంకులదే బాధ్యత
- రెండో విడతలో 30 వేల మందికి సమస్యలు
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



## రుణమాఫీపై ఫిర్యాదుల వెల్లువ

- బీఆర్ఎస్ వాట్సాప్ నంబర్‌కు రైతుల నుంచి మెసేజ్‌లు › 3
- 20 గంటల్లో 30 వేల మంది రుణమాఫీ బాధితుల ఫిర్యాదు

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై జులుం

- తుమ్మిళ్ల లిఫ్ట్ వద్ద అధికార పార్టీ నేతల దౌర్జన్యం
- ప్రొటోకాల్‌ను అపహాస్యం చేసిన కాంగ్రెస్ నాయకుడు
- తొలుత మోటర్లను ఆన్ చేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు
- ఆ తర్వాత వచ్చి మోటర్లను బంద్ చేయించిన సంపత్‌కుమార్
- రైతులకు నీళ్లివ్వాలని పోలీసుల కాళ్లు పట్టుకున్న ఎమ్మెల్యే
- విజయుడి అరెస్టుపై నిరసనలు

› 2

# స్పీకర్‌కు గడువు పెడ్తం

**మీ వైఖరి ఏమిటో చెప్పండి..!**

### నిర్దిష్ట గడువులోగా నిర్ణయించాలని సుప్రీంకోర్టు చెప్పింది కదా?
### పార్టీ ఫిరాయింపుల కేసులో అడ్వకేట్ జనరల్‌కు హైకోర్టు ప్రశ్న

హైదరాబాద్, ఆగస్టు 6 (నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై వచ్చిన ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలోగా పరిష్కరించాలని తాము స్పీకర్‌కు గడువు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తామని, దీనిపై మీ వైఖరి ఏమిటో చెప్పాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ప్రశ్నించింది. బీఆర్ఎస్ తరఫున ఎన్నికై కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఉత్తర్వులు జారీచేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలుచేసిన పిటిషన్లపై హైకోర్టులో మంగళవారం కూడా వాదనలు కొనసాగాయి. ఈ సందర్భంగా పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపిస్తూ.. సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల విస్తృత ధర్మాసనం వెలువరించిన ఉత్తర్వుల ప్రకారం ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై పిటిషన్లను మూడు నెలల్లోగా పరిష్కరించాలని చెప్పారు. దీనిపై అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి స్పందిస్తూ.. స్పీకర్‌కు కోర్టులు ఆదేశాలు జారీ చేయరాదన్నదే తమ వాదన అని, పిటిషన్‌కు విచారణార్హత లేదని ప్రకటించాలని తాము మొదటినుంచి వాదిస్తున్నామని, ఈ పరిస్థితుల్లో కోర్టు ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. మణిపూర్ ఎమ్మెల్యేలకు సంబంధించి కేశం మెఘాచంద్ కేసులో సుప్రీంకోర్టు నిర్దిష్ట గడువులోగా స్పీకర్ తన ముందున్న పిటిషన్‌పై ఉత్తర్వులు జారీచేయాలని చెప్పింది కదా? అని హైకోర్టు ప్రశ్నించింది. మరో సీనియర్ న్యాయవాది జంధ్యాల రవిశంకర్ కల్పించుకుంటూ.. స్పీకర్ ముందున్న పిటిషన్లను విచారణ చేయాలని ఇప్పటివరకు సుప్రీంకోర్టు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని చెప్పారు. మణిపూర్ ఎమ్మెల్యేల కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని 142వ అధికరణం కింద స్పీకర్‌కు నోటీసులు జారీ చేసిందని గండ్ర మోహన్‌రావు గుర్తుచేశారు. స్పీకర్ రాజ్యాంగ విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని గండ్ర మోహన్‌రావు ఆరోపించారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం ట్రిబ్యునల్ చైర్మన్ హోదాలో పార్టీ ఫిరాయింపుల పిటిషన్‌పై › 11వ పేజీలో





# నల్లా కనెక్షన్లలో తెలంగాణ ఫస్ట్

- గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ ట్యాప్ కనెక్షన్
- 2020-21నాటికే పెద్ద రాష్ట్రాల్లో మనమే టాప్
- నల్లా కనెక్షన్లలో దేశ సగటు 77.83 శాతం మాత్రమే
- రాజ్యసభలో వెల్లడించిన కేంద్ర జల్‌శక్తి మంత్రి

హైదరాబాద్, ఆగస్టు 6 (నమస్తే తెలంగాణ): గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ నల్లా కనెక్షన్ల ద్వారా తాగునీటిని అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచింది. దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో 2021నాటికే 100శాతం ట్యాప్ కనెక్షన్ ద్వారా తాగునీటిని అందించిన రాష్ట్రంగా ఖ్యాతి గడించింది. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ సోమవారం రాజ్యసభకు వెల్లడించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ › 10వ పేజీలో

## మాపై ఎన్ని ఒత్తిళ్లో మీకేం తెలుసు?




- మా స్థానంలో మీరు కూర్చుంటే తెలుస్తది
- లాయర్లపై సీజేఐ చంద్రచూడ్ ఆగ్రహం
- ముందుగా తమ పిటిషన్లను విచారించాలన్న ఒత్తిడిపై తీవ్ర అసహనం › 8



## యూనస్‌కు బంగ్లా పగ్గాలు

- తాత్కాలిక ప్రభుత్వాధినేతగా నోబెల్ గ్రహీత
- విద్యార్థుల ప్రతిపాదనకు దేశాధ్యక్షుడి ఆమోదం
- బంగ్లా రాజకీయ సంక్షోభానికి తాత్కాలిక తెర › 7
- షేక్ హసీనా రాజీనామాతో రాజకీయ సంక్షోభం
- పార్లమెంటును రద్దు చేసిన అధ్యక్షుడు షహబుద్దీన్
- తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సమ్మతి
- జైలు నుంచి మాజీ ప్రధాని ఖలీదా జియా విడుదల






# గ్రూప్-1 అంతా సక్రమమే!

- న్యాయచిక్కులు ఉండొద్దనే జీవో 55ను సవరించాం
- జీవో29 లోనూ రిజర్వేషన్లు పాటించాలనే ఉన్నది
- తొలుత జనరల్ మెరిట్.. ఆ తర్వాతే 1:50 ఎంపిక
- షార్ట్‌ఫాల్ ఉంటే కిందివారికి అవకాశం కల్పించాం
- జనరల్ మెరిట్‌లో ఏ కులాలవారున్నా తీసుకున్నాం
- మెయిన్ పూర్తికాగానే కటాఫ్ మార్కులు వెల్లడిస్తాం
- ఇకముందు కూడా ఇంటర్వ్యూల విధానం ఉండదు
- అభ్యర్థుల అనుమానాలపై అధికార వర్గాల వివరణ › 10
- నిబంధనల మేరకే ఎంపిక జరిగిందన్న ప్రభుత్వ వర్గాలు



### కటాఫ్ మార్కులు చెప్పరెందుకు?

- జీవో 29 ప్రకారం నియామకాలతో రిజర్వ్ కోటాలో అన్నివర్గాలకు అన్యాయం › 10
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



బోధన్ సీఐ ఆఫీసు ముందు ఆందోళనకు దిగిన బాలిక బంధువులు

## లిఫ్ట్ ఇస్తానని బాలికపై కౌన్సిలర్ లైంగికదాడి

- కారులో ఎక్కించుకొని అఘాయిత్యం.. నిజామాబాద్ జిల్లాలో ఘటన
- నిందితుడిని చితకబాదిన స్థానికులు.. పోక్సో కింద కేసు నమోదు › 11

## రగులుతున్న బ్రిటన్

- వలసదారుల వ్యతిరేక ఆందోళనలు ఉద్రిక్తం
- దేశవ్యాప్తంగా అల్లర్లు.. ఆస్తుల ధ్వంసం › 7
- పోలీస్‌పై పెట్రో బాంబులు.. 370 మంది అరెస్ట్